



# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU



ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు

- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com

9440662699



అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 215, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2

శుక్రవారం, 19-01-2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి..

● రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న 125 అడుగుల ఎత్తు కలిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు లక్షలాదిగా ప్రజలందరూ తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కోరారు.

గురువారం మధ్యాహ్నం ఆయన పామర్రు ఆర్ అండ్ బి అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి రేపు రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభించనున్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణపై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి దిక్సూచి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని విజయవాడలోని స్వరాజ్య మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్నారని, ఈ కార్యక్రమానికి కుల మత పార్టీ వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

విజయవాడ నడిబొడ్డున ఎంతో విలువైన సుమారు 20 ఎకరాల సువిశాల స్థలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని సముచిత స్థానం కల్పించిందుకు అంబేద్కర్ గారి అభిమానులు, ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

నాలుగు వందల కోట్లకు పైగా ఖర్చుతో స్వరాజ్ మైదానంలో రూపుదిద్దుకున్న అంబేద్కర్ స్మృతి వనంలోని విశిష్టతలను ఆయన వివరించారు. విగ్రహం ఎత్తు 125 అడుగులు, పీఠం ఎత్తు 81 అడుగులతో కలిపి మొత్తం 206 అడుగులు కలిగి ఉంటుందని అన్నారు. విగ్రహం కింది భాగంలో మూడు వేల మంది కూర్చోగలిగే మల్టీ కన్వెన్షన్ హాల్, 2 వేల మంది ఆసీనులు కాగల ఓపెన్ థియేటర్, పదివేల పుస్తకాలతో గ్రంథాలయం, బుద్ధిస్టుల ధ్యాన కేంద్రం, ఫౌంటెన్లు, పార్కు వంటి అన్ని రకాల సదుపాయాలతో దేశంలో కనీ వినీ ఎరుగని రీతిలో అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. ఈ విగ్రహాన్ని స్వేచ్ఛ, సమానత్వానికి గుర్తుగా (స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ, లిబర్టీ) అని పిలుస్తామని తెలిపారు. ఈ స్మృతి వనం రానున్న కాలంలో గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప పండుగగా నిర్వహించనున్నదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే సంబంధించిన వ్యక్తి కాదని, దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన మహోన్నత వ్యక్తి విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిగా ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని చైర్మన్ కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగదేసి రవికుమార్, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


rajadhanivartalu.com


# ఆంధ్రకు తలమానికంగా డాక్టర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ సమతా విగ్రహం

- **విజయవాడలో రూ.400 కోట్లతో 125 అడుగుల నిలువెత్తు అంబేద్కర్ విగ్రహం**
- **సీఎం వైయస్ జగన్ సంకల్పించి పూర్తిచేసిన మహాయజ్ఞమిది**
- **అంబేద్కర్ బాటలో నడిచే సీఎం వైయస్ జగన్**
- **రేపు విగ్రహావిష్కరణతో జాతికి అంకితమిచ్చే కార్యక్రమానికి అందరూ తరలిరావాలి: మంత్రి మేరుగు నాగార్జున**
- **సామాజిక న్యాయ సంస్కర్త వైయస్ జగన్**
- **బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికోసం రూ.2.50 లక్షల కోట్లు అందజేశారు**
- **అట్టడుగు వర్గాలను అన్నివిధాలా అణగదొక్కిన వ్యక్తి చంద్రబాబు**
- **డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పెట్టనందుకు చంద్రబాబు సిగ్గుపడాలి: మంత్రి మేరుగు నాగార్జున**
- **సంతనూతనలపాడులో నా గెలుపునకు టీజేఆర్ సహకరిస్తారు: మంత్రి మేరుగు నాగార్జున**
- **మేరుగు నాగార్జున గెలుపు కోసం కృషి చేస్తా: ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు**

**రాజధాని వార్తలు,** తాడేపల్లి: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తలమానికంగా డాక్టర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ సమతా విగ్రహాన్ని సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశామని మంత్రి మేరుగు నాగార్జున, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు తెలిపారు.

సంతనూతలపాడులో నా గెలుపునకు టీజేఆర్ సహకరిస్తారు: మంత్రి మేరుగు నాగార్జున

వచ్చే ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా పోటీచేయాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, గౌరవ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి ఆదేశించారు. ఆమేరకు ఇప్పటికే అక్కడ మా పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న శ్రీ టీజేఆర్ సుధాకర్‌బాబు కూడా నాకు అన్నివిధాలుగా సహకరించి పార్టీ గెలుపునకు పనిచేయనున్నారు. మేమిద్దరం కలిసి ఆ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాము.

**సమన్వయకర్తగా నియామకాన్ని స్వాగతిస్తున్నాను: ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు**

వేమూరు శాసనసభ్యులు, మంత్రివర్యులు మేరుగు నాగార్జున అన్నను నూతనంగా సంతనూతలపాడు నియోజకవర్గానికి సమన్వయకర్తగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించడాన్ని నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. ఆయనకు నా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

దళితుల్ని హీనంగా చూసిన చంద్రబాబు: చంద్రబాబు పరిపాలనలో దళితుల్ని నీచంగా చూశారు. చాలా దారుణంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని, మా కులప్రస్తావనల్ని తెచ్చి మా కులాల్లో ఎవరూ పుట్టకూడదని చంద్రబాబు అన్నాడు. మా దళిత జాతి అంతుచూస్తానన్నాడు. మరీ దారుణమైన విషయం ఏమిటంటే.. అంబేద్కర్ గారి రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన చట్టాలను ఆయన చుట్టాలుగా వాడుకుని మా మీద దాడులు, అఘాయిత్యాలు, అమానుషాలు, వెలివేతలకు పాల్పడ్డాడు. దళిత మహిళల్ని వివస్త్రలను చేయించాడు. ఇంత నీచమైన ఘటనలకు పాల్పడిన ఆయన.. ఏనాడూ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటుకు పూనుకోలేదు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యవాదులంతా ఆరాధ్యదైవంగా పూజించే అంబేద్కర్ మహాశయుని విగ్రహం పెట్టాలనే కనీస ఆలోచన కూడా చేయలేదు.

**దేశానికే ఐకాన్ గా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు:**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిపై ఉన్నటువంటి భక్తి, అనురక్తితో ఒక గొప్ప సంకల్పానికి జగన్ గారు శ్రీకారం చుట్టారు. విజయవాడ నడిబొడ్డున బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జాతి యావత్తూ గర్వించ దగ్గ విషయం. మొదట్లో రూ.175 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడదామని అనుకున్నప్పటికీ.. దాదాపు రూ.400 కోట్లను వెచ్చించి ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తులో, మరో 81 అడుగుల పీఠంతో.. దేశానికే ఒక ఐకాన్‌లా అంబేద్కర్ విగ్రహ ప్రాజెక్టును తీర్చిదిద్దారు.

ప్రపంచ నలుమూలలనున్న అంబేద్కరిస్టులు భారతదేశానికి వచ్చి ఆంధ్రప్రదేశ్ లో, విజయవాడలో నిర్మితమైన ఈ భారీ విగ్రహ ప్రాజెక్టును సందర్శించేంత గొప్పగా ఇక్కడ తీర్చిదిద్దారు. అంబేద్కర్ గారి మహా శిల్పంతోపాటు మ్యూజియం, లైబ్రరీ, అత్యంత సుందరంగా స్మృతివనం నిర్మాణ పనులు

# మేనల్లుడి నిశ్చితార్థవేడుకల్లో మూడు నిముషాలే...






**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** వైఎస్ షర్మిల కుమారుడు రాజారెడ్డి నిశ్చితార్థ వేడుకల్లో షర్మిల–జగన్‌ల మధ్య ఉన్న దూరం స్పష్టంగా కనిపించింది. మేనల్లుడి నిశ్చితార్థానికి సతీసమేతంగా వెళ్లిన జగన్మోహన్ రెడ్డి గోల్కొండ రిసార్ట్స్‌లో కేవలం రెండున్నర మూడు నిమిషాలు మాత్రమే గడిపారు.

వేదికపైకి వెళుతున్నపుడు ఎదురొచ్చిన కేవీపీ సతీమణిని ఆలింగనం చేసుకున్న జగన్ ఆ తర్వాత సోదరి షర్మిల, తల్లి విజయమ్మను పలకరించారు. మేనల్లుడు రాజారెడ్డిని ఆలింగనం హత్తుకుని అభినందనలు చెప్పారు. కాబోయే వధువు ప్రియను ఆశీర్వదించారు. ఇదంతా రెండున్నర మూడు నిమిషాల వ్యవధిలో ముగిసిపోయింది.

హైదరాబాద్ శివారు గండిపేటలోని గోల్కొండ రిసార్టులో గురువారం సాయంత్రం వేడుక జరిగింది. తెలంగాణ మంత్రులు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు. వేడుకలో పాల్గొనేందుకు సాయంత్రం 8 గంటల సమయంలో సిఎం జగన్ రిసార్టుకు చేరుకున్నారు. సతీమణి భారతితో కలిసి నేరుగా ప్రధాన వేదిక వద్దకు వెళ్లారు. జగన్ వెంట చిన్నాన్న వైవీసుబ్బారెడ్డితో పాటు వ్యక్తిగత సిబ్బంది కనిపించారు.

వధువరుల్ని ఆశీర్వదించడానికి ముందు సోదరి షర్మిలను జగన్‌కు దగ్గరకు తీసుకున్నారు. తల్లి విజయమ్మను ఆప్యాయంగా హత్తుకున్నారు. ఆ సమయంలో షర్మిల ముఖంలో పెద్దగా స్పందన కనిపించలేదు. నూతన జంటకు బోకే ఇస్తుండగా గ్రూపు ఫొటో తీసే సమయంలో షర్మిల దూరంగా ఉండటం గమనించి దగ్గరకు రావాలని పిలిచారు. ఫొటో కోసం దగ్గరకు రావాలని ఒకటి రెండు సార్లు పిలిచిన తర్వాత షర్మిల ఆమె భర్త అనిల్ విజయమ్మ పక్కన నిలబడ్డారు.

పవన్, భట్టి విక్రమార్కలతో ఉల్లాసంగా సోదరుడు జగన్మోహన్ రెడ్డితో అంటిముట్టనట్టుగా వ్యవహరించిన షర్మిల జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వచ్చిన సమయంలో ఉల్లాసంగా కనిపించారు. నవ్వుతూ పవన్‌ను స్వాగతించారు. తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఇతర మంత్రులు వచ్చినపుడు కూడా షర్మిల వారిని సంతోషంగా ఆహ్వానిస్తూ కనిపించారు.



## ఎన్టీఆర్ 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల వేడుకలు

ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల విజయోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో జరిగాయి.

ఎన్టీఆర్ సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యంలో ' మనదేశం' చిత్ర నిర్మాత శ్రీమతి కృష్ణవేణి, ఆ చిత్ర దర్శకుడు ఎల్.వి. ప్రసాద్ కుమారుడు రమేష్ ప్రసాద్, పూర్ణా పిక్చర్స్ అధనేత విశ్వనాథ్ ను ఈ సందర్భంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ ఛైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ – ఇవాళ 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల వేడుకలు, ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం రోజున జరుపుకుంటున్నాం. ఎందరో నాయకులు వస్తారు వెళ్తారు, కానీ ప్రజలకు సేవ చేసిన వారే చిరకాలం గుర్తుంటారు. అలాంటి గొప్ప నాయకుడు ఎన్టీఆర్. 40 ఏళ్ల తర్వాత దేశానికి ఎలాంటి అవసరాలు ఉంటాయో ఊహించి ముందే చెప్పిన గొప్ప దూరదృష్టి గల నాయకుడు ఆయన. నటుడిగా ఎన్టీఆర్ గొప్పదనం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు అన్నారు.


నిర్మాత ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ – తెలుగు సినిమా రంగంపై ఎన్టీఆర్ వేసిన ముద్ర చెరగనిది. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్ గా, దర్శకుడిగా తెలుగు సినిమా అభివృద్ధికి బాటలు వేశారు. ఎన్టీఆర్ రాజకీయ నాయకుడిగా ప్రజాసేవ చేశారు. ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఆ తర్వాతి ముఖ్యమంత్రులు కొనసాగించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 'మనదేశం' 75 సంవత్సరాల వేడుక చేయడం సముచితంగా ఉ ంది. అన్నారు.

నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ – ఎన్టీఆర్ మన మధ్య లేకున్నా, ఆయన ఆశీస్సులు ఎప్పుడూ మనతోనే ఉంటాయి. ఇవాళ ఎన్టీఆర్ సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని, వజ్రాన్ని కూడా సానపట్టాలి. అలా 'మనదేశం' సినిమాలో అవకాశం ఇచ్చి ఎన్టీఆర్ ను నటుడిగా మెరుగులు దిద్దింది ఎల్వీ ప్రసాద్, కృష్ణవేణి అమ్మగారని వారికి మా కుటుంబం ఎంతో రుణపడి ఉంటుందని చెప్పారు.

శ్రీమతి కృష్ణవేణి గారు మాట్లాడుతూ ఇంతమంది పెద్దల సమక్షంలో మేము నిర్మించిన 'మనదేశం' చిత్రం 75 సంవత్సరాల వేడుక జరగటం, ఆ సినిమా ద్వారా రామారావుగారిని మేము పరిచయం చేయటం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ – ఇవాళ 'మనదేశం' సినిమా స్వర్ణోత్సవ వేడుకలు, ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం జరపడం, ఈ సందర్భంగా మాకు సత్కారం చేయడం సంతోషంగా ఉంది. నాన్న ఎల్వీ ప్రసాద్ గారు ఎంతో కష్టపడి పరిశ్రమలో ఎదిగారు. ఆయన కృషి వల్లే మేము ఇవాళ సినిమా రంగంలో ఒక భాగంగా కొనసాగడమే కాదు ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్స్ తో పేద ప్రజలకు సేవ చేయగలుగుతున్నాం. ఎన్టీఆర్ తో నాన్న గారికి మంచి అనుబంధం ఉండేదని, ఎన్టీఆర్ ను మనమంతా నిత్యం స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు. పూర్ణా పిక్చర్స్ విశ్వనాథ్ గారు మాట్లాడుతూ రామారావుగారు నటించిన 'పల్లెటూరి పిల్ల' సినిమాను తాము ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల చేశామని, ఆ తరువాత వారు నటించిన 30కి పైగా సినిమాలు తామే పంపిణీ చేశామని, రామారావుగారి కుటుంబంతో ఎంతో అనుబంధం ఉందని చెప్పారు.

నిర్మాతల మండలి తుమ్మల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రామారావు లాంటి మరో నటుడు, నాయకుడు పుట్టరని ఆయనకు ఆయనే సాటి అని చెప్పారు.




ఎన్.టి.ఆర్. స్మారక నాణాన్ని ముద్రించటం తమ అదృష్టమని, ఆ నాణాన్ని ఇప్పటికే 25 వేలకు పైగా అమ్మామని, ఇది దేశంలోనే రికార్డ్ అని హైదరాబాద్ మింట్ శ్రీనివాస్ తెలిపారు. ఎన్.టి.ఆర్. కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్ట్ కమిటీ సభ్యుడు భగీరథ సమన్వయం చేయగా దొప్పలపూడి రామమోహనరావు, అట్లూరి నారాయణరావు, విక్రమ్ పూల, మండవ సతీష్, శ్రీపతి సతీష్ అతిథులను పుష్పగుచ్చాలతో సత్కరించారు.

## రాష్ట్రంలో టీడీపీ-జనసేన గాలి వీస్తోంది

■ మహనీయులు పుట్టిన గడ్డలో గంజాయి మొక్కలు

■ బూతులు మాట్లాడేవారికే జగన్ పదవులు

■ పాలకులు అంటే సేవకులు అని ఎన్టీఆర్ చాటిచెప్పారు

■ గుడివాడ 'రా..కదలిరా' బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

■ "ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గుడివాడ సభలో ఎటుచూసినా జనమే... జనం. నిన్నటివరకు బూతులు మాట్లాడిన వారు ప్రజాగ్రహంలోకొట్టుకుపోవడం ఖాయం.. భూస్థాపితం కావడం ఖాయం.

■ తెలుగుదేశం–జనసేన నాయకులు, కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే.. తమకు ఎవరు ఎదురొచ్చినా తొక్కేస్తామనేలా ఉన్నారు. మనశక్తిని ఎవరూ ఆపలేరు.

■ తెలుగుదేశం–జనసేన గెలుపు అన్ స్టాపబుల్.

■ రా..కదలిరా సభను గుడివాడ లో నిర్వహించడాని కారణం.. దేశ రాజకీయాలను తిరగరాసిన నాయకుడు పుట్టిన ప్రాంతం కావడమే.

■ ఆత్మగౌరవ నినాదంతో తెలుగువాడి సత్తాను, శక్తియుక్తుల్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్.

■ సంక్షేమ పథకాలకు ఆద్యుడు.. సుపరిపాలనకు బాటలు వేసిన మహానుభావుడు. నిమ్మకూరులో పుట్టి.. చిత్రసీమను, రాష్ట్రాన్ని ఏలిన .. కథానాయకుడు, మహానాయకుడు, యుగపురుషుడు ఎన్టీఆర్.

■ తెలుగుదేశం అంటేనే తెలుగువారి పౌరుషం...ఆత్మగౌరవం.. సంక్షేమం.. సామాజిక న్యాయాల కలబోత. ఎదురొచ్చినవారిని.. ఎదిరించే వారిని తొక్కుకుంటూ ముందుకు సాగే సైన్యమున్న పార్టీ తెలుగుదేశంపార్టీ.

■ దేశానికి మహామహుల్ని అందించి, సాంస్కృతిక, సాహితీ, రాజకీయ, సినీ రంగాలకు వేదికగా నిలిచింది కృష్ణాతీరం.. కృష్ణా జిల్లా.

■ ఈ ప్రాంతంలో ప్రతి ఊరికి ఒక ఘనచరిత్ర ఉంది. గొప్పగొప్ప వ్యక్తులు నడయాడిన ప్రాంతమిది. ప్రతి వ్యక్తికి కీర్తి ప్రతిష్టలు ఉన్నాయి.

■ రాజకీయ ఉద్దండులైన భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, చంద్ర రాజేశ్వరరావు, కే.ఎల్.రావు, మండలి వెంకట కృష్ణారావు వంటి ఎందరో గొప్ప వ్యక్తులు పుట్టిన ప్రాంతం.

■ కృష్ణా పత్రిక వ్యవస్థాపకులు ముట్లూరి కృష్ణారావు, ఆంధ్రపత్రిక కాశీనాథుని నాగేశ్వరరావు, పత్రికా ప్రముఖులు నార్ల వెంకటేశ్వరరావు ఈ జిల్లావారే.

■ అక్కినేని నాగేశ్వరరావు, ఘంటసాల, వేదాంతుల రాఘవయ్య, మల్లాది రామకృష్ణశాస్త్రి, వేటూరి సుందరరామ్మూర్తి ఇక్కడివారే. జ్ఞానపీఠ్ అవార్డ్ గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ ఈ గడ్డపైనే పుట్టారు. బ్రిటీష్ కాలంలో భారత క్రికెట్ జట్టుకు నాయకత్వం వహించింది మన బందరు వాసి సీ.కే.నాయుడు.

■ సంఘ సంస్కర్త త్రిపురనేని రామస్వామి, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు, గోరా వంటి మహనీయులు ఈ గడ్డపైనే పుట్టారు.

■ కూచిపూడి నాట్యం దేశానికే గర్వకారణం.. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది.

■ ఈ చల్లని సాయంత్రం వేళ కృష్ణా తీరప్రాంతంలో పుట్టిన మహనీయులు.. కళల్ని తలుచుకుంటే చెప్పలేనంత ఆనందం కలుగుతోంది.

■ ఎన్టీఆర్ గారు మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచింది ఈ గుడివాడ నుంచే, ఆయన రాజకీయ ప్రస్థానం ఇక్కడే మొదలైంది.

■ ఎందరో మహామహులు పుట్టి, నడయాడిన తులసివనంలో ఇప్పుడు గంజాయి మొక్కలు పుట్టాయి. ఆ గంజాయి మొక్కల్ని ఏరివేయాలా..లేదా?

■ అధికారమంటే బూతులు.. దోపిడీ.. కేసినోలు.. పేకాటలు.. కబ్జాలు. అదే వీళ్లకు తెలిసింది.

■ సంక్రాంతికి కూడా కేసినోలు .. జూదక్రీడలు నిర్వహించి మన డబ్బులు కొట్టేస్తున్నారు. అలాంటి వీళ్లను క్షమించాలా?

■ తొందర్లోనే మీ అందరి కథ తేలుస్తాం. మీరు మంచి చేస్తే సహకరిస్తాం. కానీ మీరు చేసిన అరాచకాలు..రౌడీయిజం తలుచుకుంటే రక్తం మరిగిపోతోంది.

■ ఎన్టీఆర్ 8 సంవత్సరాలు.. నేను 15 సంవత్సరాలు అధికారంలో ఉన్నాం. 22 ఏళ్లలో మనం ఆలోచించి ఉంటే ఈ గంజాయి మొక్కలు పెరిగేవా?

సీఎం పదవికి జగన్ అనర్హుడు

■ ముఖ్యమంత్రి పదవికి అర్హతలేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు. బూతు శ్రీ అయిన వ్యక్తికి ఎమ్మెల్యే పదవి...బూతురత్నకు ఎంపీ పదవి.. బూతుసామ్రాట్ అయితే మంత్రి పదవి... ఇదీ ఈనాడు రాష్ట్రంలో సాగుతున్న రాజకీయం.

■ ఎంపీలంటే పార్లమెంట్ లో మాట్లాడి కేంద్రాన్ని మెప్పించి రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకురావాలి. కానీ ఇక్కడున్న సైకో అవన్నీ అవసరం లేదంటున్నాడు.. చంద్రబాబుని తిట్టావా.. పవన్ కల్యాణ్ ను తిట్టావా.. లోకేశ్ ను తిట్టావా.. అవేవీ చేయలేదు కాబట్టి..నీకు టిక్కెట్ ఇవ్వను అన్నాడు.. ఇక్కడున్న ఎంపీని. అదీ వీళ్ల రాజకీయం.













# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699




# 'ఊరు పేరు భైరవకోన'

**ప్రేక్షకులకు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సందీప్ కిషన్**

హీరో సందీప్ కిషన్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ ల మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మొదటి రెండు పాటలు- నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మా చార్ట్‌బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. ఫిబ్రవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా నిర్వహించిన ఈవెంట్ లో ట్రైలర్ ని లాంచ్ చేసింది.
సందీప్ కిషన్, వర్షా బొల్లమ్మ మధ్య వండర్ ఫుల్ లవ్ కెమిస్ట్రీ తో ప్రారంభమైన ట్రైలర్ తర్వాత భైరవకోన అనే ఫాంటసీ ప్రపంచంలోకి ప్రేక్షకులని తీసుకెళ్ళింది. 'గరుడు పురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవకోన' అనే వాయిస్ ఇంట్రోతో భైరవకోన ఫాంటసీ ప్రపంచాన్ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు." భగవంతుడి ఆధీనంలో కూడా లేనిది కర్మ సిద్ధాంతం.. లిఖించబడిందే జరుగుతుంది. రక్తపాతం జరగనీ". "చేతికి అంటిన రక్తాన్ని కడిగినంత సులువు కాదు.. చేసిన పాపాన్ని కడగడం"అనే డైలాగ్స్ కథపై చాలా క్యూరియాసిటీని పెంచాయి. సందీప్ కిషన్ ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ కనపరిచారు. యాక్షన్ సీక్వెన్స్ లో ఇంటెన్స్ గా కనిపించారు. వర్షా బొల్లమ్మ పాత్ర ఆకట్టుకుంది. ఆమె ఒక యాక్షన్ సీక్వెన్ లో కనిపించడం చాలా ఆసక్తికరంగా వుంది.
దర్శకుడు విఐ ఆనంద్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచే ఫాంటసీ అడ్వెంచర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని ట్రైలర్ భోరోసా ఇస్తోంది. శేఖర్ చంద్ర అందించిన నేపథ్య సంగీతం విజువల్స్ ని మరింతగా ఎలివేట్ చేశాయి. రాజ్ తోట కెమరాపనితనం బ్రిలియంట్ గా వుంది. విజువల్స్ చాలా గ్రాండ్ గా వున్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. వీఎఫ్ఎక్స్ టాప్ క్లాస్ లో ఆకట్టుకున్నాయి. మొత్తానికి ఫాంటసీ విజువల్ వండర్ ని ప్రజెంట్ చేసిన ట్రైలర్ చిత్రంపై అంచనాలని మరింతగా పెంచింది.
ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందీప్ కిషన్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా ముద్దు బిడ్డ, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి నేడు. ఆయన్ని స్మరిస్తూ మా ట్రైలర్ ని లాంచ్ చేశాం. దర్శకుడు విఐ ఆనంద్ గారు అనుకున్న ప్రాజెక్ట్ అనుకున్నట్లుగా, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలని దాదాపు రెండున్నరేళ్ళు ఈ చిత్రం కోసం ఒక బాధ్యతతో పని చేశాం. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలనే బాధ్యత ఎంత వుందో అంతకంత నిర్మాత అనిల్ సుంకర గారికి, రాజాకి, నాకు, సినిమాలో పని చేసి అందరికీ ఈ చిత్రం పెద్ద విజయం సాధించడం మా అందరికీ చాలా అవసరం. ఆ బాధ్యతని అవసరాన్ని ప్రతిరోజు గుర్తు చేసుకుంటూ పని చేశాం. ఇందులో నిజమేనే చెబుతున్నా పాట చాలా పెద్ద హిట్ అయ్యింది. దీనికి పూర్తి కారణం ప్రేక్షకులు ఆదరణ. చాలా గొప్పగా ఆదరించారు. ఫిబ్రవరి 9న దెయ్యాలు, భూతాలు, మ్యాజిక్కు, మంచి హ్యూమర్, పాటలు, బోలెడంత యాక్షన్ వున్న చిత్రాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. ఊరు పేరు భైరవకోన కమర్షియల్లీ ప్యాకేజ్డ్ ఎంటర్ టైనర్. ఫిబ్రవరి 9న సినిమా థియేటర్స్ లోకి వస్తుంది. తప్పకుండాఅందరినీ ఎంటర్ టైనర్ చేస్తుంది" అన్నారు
హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు విఐ ఆనంద్ గారికి ధన్యవాదాలు. సందీప్ కిషన్ అమెజింగ్ కోస్టార్. గ్రేట్ ప్రొడ్యూసర్స్ ఎక్కడా రాజీపడకుండా సినిమాని చాలా గొప్పగా నిర్మించారు. శేఖర్ చంద్ర గారు చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. నిజమేనే చెబుతున్న పాటకు చాలా అద్భుతమైన రీచ్ వచ్చింది. ప్రేమికులందరికీ థాంక్స్( నవ్వుతూ). ఫిబ్రవరి 9న ఫ్రీ వెలెంటైన్ ట్రీట్ లా ఈ సినిమాని చూడండి. ఖచ్చితంగా నచ్చుతుంది. సినిమాలో ప్రేమకథ థ్రిల్ ఇస్తుంది. ఖచ్చితంగా అందరూ థియేటర్స్ లోనే చూడండి. ఇది గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే మూవీ" అన్నారు.






Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan